## గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 14-09-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-09-14 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-09-15 | 2021-09-16 | 2021-09-17 | 2021-09-18 | 2021-09-19 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 4.0 | 6.0 | 4.0 | 6.0 | 8.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 36.1 | 36.3 | 36.2 | 36.2 | 36.3 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 26.2 | 26.0 | 26.5 | 25.8 | 26.3 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 75 | 77 | 78 | 78 | 79 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 49 | 42 | 40 | 43 | 46 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 16.0 | 13.0 | 14.0 | 12.0 | 12.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 250 | 270 | 270 | 240 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 3 | 5 | 6 | 6 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 36-37 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 25-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

నేలలో తగినంత తేమ ఉన్న చోట్ల రైతులు ఉలవ, అలసంద, అనుము పంటలు విత్తుకొనుటకు అనుకూలం.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం వేరుశనగలో ఆకుమచ్చ ఆశించడానికి అనుకూలం. నివారణగా ప్రోపికోనజోల్ 1 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చెయ్యాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం వరిలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా పై పాటుగా వేయు నత్రజని ఎరువును తాత్కాలికంగా నిలిపి పొలంలో నీరు ఎక్కువ రోజులు నిలువ ఉండకుండా మురుగు నీటి కాలువల ద్వారా వెలుపలకు పంపాలి. ఎరువులను ఒకేసారి కాకుండా దశల వారీగా వేసుకోవాలి. ఎక్కువగా వున్నప్పుడు నివారణగా కాపర్‌ఆక్సీక్లోరైడ్ 600 గ్రా.+ప్లాంటామైసిన్ 50 గ్రా. ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణంలో వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా. /లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వేరుశనగ పంటలో పొగాకు లద్దెపురుగు ఎక్కువయ్యి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ 1.5 – 2 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి సాయంత్రం వేళల్లో పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వేరుశనగ పంటలో అకుమచ్చ తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ప్రొపికొనజోల్ 1 మి.లీ. / లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |
| హార్స్ గ్రామ్ | సెప్టెంబరు మాసం ఉలవ పంట విత్తుకొనుటకు అనుకూలం. ఉలవ పంట విత్తే రైతులు పి.డి.ఎం.-1, వి.జెడ్.ఎం.-1, పి.హెచ్.జి.-9, పి.హెచ్.జి.-62 వంటి రకాలను ఎన్నుకొని విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తు దూరం వరుసల మధ్య 30 సెం.మీ. మరియు మొక్కకు మొక్కకు మధ్య 10 సెం. మీ. ఉండేలా చూడాలి. |
| మైజ్ | ప్రస్తుతం మొక్కజొన్న మరియు ఇతర గడ్డి జొన్న వంటి పంటలలో కత్తెర పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం ఉన్నది. నివారణగా లార్విన్ 1 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో సూది పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా స్పైనోసాడ్ 0.3 మి. లి.(లేక) లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుత వాతావరణం టమోట పంటలో బాక్టీరియా ఆకుమచ్చ తెగులు (లేక) ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా కాపర్ హైడ్రాక్సైడ్ (కొసైడ్) 2.5-3 గ్రా./లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చెయ్యాలి. |
| వంకాయలు | ప్రస్తుత వాతావరణం వంగలో కాయ మరియు కొమ్మ తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా పురుగు ఆశించిన కాయలు, కొమ్మలను త్రుంచి, తీసి నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి. లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |